# Vaartha

| Section: Vaartha City | P.N. 10 | **Hyderabad** | **16-Dec-18** |
|---|---|---|---|



వార్త

# వయోవృద్ధుల పట్ల చిన్న తగదు..!

- జీవిత చరమాంకంలో బాధిస్తున్న ఒంటరితనం
- ఊపిరి ఎప్పుడు పోతుందా? అని ఎదురుచూపులు
- వైద్యానికి దిక్కుండదు. రోగాలతో కాలక్షేపం తప్పదు
- 1999 నాటి వృద్ధుల జాతీయ విధానానికి తూట్లు
- ముదిమి వయసులోనే వారి చిరునామా వృద్ధాశ్రమం కాకూడదు

**హైదరాబాద్,డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఒకరి కోసం ఒకరు...అనడంలో సహాకారం ధ్వనిస్తుంది. అంతకు మించి, మానవత్వం పరిమళిస్తుంది. పిల్లల మేలు కోరి అహర్నిషలు శ్రమిస్తారు. వారి కోసమే సర్వాన్ని త్యాగం చేస్తారు. తిరిగి ఆ తల్లిదండ్రులు ముదుసలివారవడంతో ఆ కుటుంబ సభ్యలే మేలు మరచి వ్యవహరిస్తున్న నేటి అనాగరిక సమాజంలో ఉన్నాము మనం. క్షణం తీరిక లేకుండా ఉరుకుల,పరుగుల జీవన ప్రయాణంలో ఓ చక్రం వలే తిరుగు తున్నారు. సాటి మనిషి పట్ల గౌరవ మర్యాదలు కరువై అసలు జీవితాలకు అర్థమే లేకుండ పోయిన రోజులివి. మనం ఈ రకమైన అనాగరిక సమాజంలో ఎందుకు జీవిస్తున్నామో అని 1980లోనే ప్రశ్నించారు ప్రముఖ ఆంగ్ల రచయిత జార్జి ఇలియట్. ఆనాటి లింగ వివక్ష,వృద్ధుల పట్ల నిర్లక్ష్య ధోరణులపై అక్షర పోరాటం చేశారు. కాలం గడుస్తున్న కొద్ది, దేశ విదేశాల్లో పరిస్థితులు దిగజారు తున్నాయే తప్ప మెరుగుపడటం లేదు. ఆమె మాటల్లో చెప్పాల ంటే, వృద్ధాప్యం అనేది వారితో పాటు ఇతరులకు సమస్యగా పరిణమించింది. అలాంటి స్థితికి సాక్షాత్తు కుటుంబసభ్యులే కొంతవరకు కారకులవుతున్నారు. చట్టాలు చేయడమే తప్ప వాటి అమలును పట్టించుకోని వైఖరితో ప్రభుత్వాలు మరికొంత కారణమవుతున్నాయి. వయోవృద్ధుల బాగోగులను చూడాల్సిన చట్టం 17 ఏళ్ళ నాటిది. దేశవ్యాప్తంగా దాని అమలు తీరు అంతంత మాత్రంగానే ఉంది. వృద్ధుల్లో 4వ వంతైనా ఆ చట్టం పరిధిలోకి రాలేదు. ఇప్పటికీ అనేక మంది మానసిక,శారీరక వేధింపులతో తల్లడిల్లిపోతున్నారు. అవమానకరమైన పరిస్థితుల్లో అత్యధిక మంది వృద్ధులు వారి బతుకుజట్కాబండిని లాగుతున్నారు. వారికి కనీస అవసరాలైన తీరక మరెందరో అల్లాడుతున్నారు. ఎటువంటి ఆదాయం పొందలేక, దానికి తోడు ఇంట్లో వారి చివాట్లను భరించలేక కుంగిపోతున్న వారు చాలానే ఉన్నారు. వీటన్నిటి దృష్ట్యా, వృద్ధ జనసంక్షేమ సాధనే లక్ష్యంగా 1999 నాటి జాతీయ విధానాన్ని కేంద్రం సవరించక తప్పదని ప్రముఖ స్వచ్ఛంద సంస్థ హెల్పేజ్ ఇండియా అభిప్రాయపడింది. ఆ మేరకు వివేదికను ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యం విచారణ సందర్భంగా న్యాయస్థానానికి సమర్పించింది. సమస్య తీవ్రతతో పాటు ప్రభుత్వం, పౌరసమాజం నిర్వర్తించాల్సిన గురుతర పాత్రను ఇది తేటతెల్లం చేసింది. పిల్లల విద్య,ఉపాధి,వ్యాపారం కోసం దేశ,విదేశాలకు మరియు ఇతర రాష్ట్రాలకు వెళ్ళడం ద్వారా వృద్ధులు ఒంటరి జీవితం గడపాల్సి వస్తుంది. పిల్లలు పట్టించుకోని తల్లిదండ్రులకు అండగా నిలబడేందుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వయోవృద్ధుల సంఘాలు ఒకే తాటిపైకి రావడం శుభపరిణామం. అవన్నీ సమాఖ్యగా రూపొందడం హర్షణీయం. వృద్ధుల బాధలను మానసిక,సామాజిక,ఆర్థిక,భావోద్వేగ పరంగా విశ్లేషించి పరిష్కార మార్గాలను ప్రభుత్వాలకు సూచించే ప్రక్రియలు ఇప్పటికే ప్రారంభమైనవి. ఆసుపత్రుల్లో వైద్యపరమైన సౌకర్యాలు కల్పించాల్సింది మాటల్లో కాదు,చేతల్లో. మన కోసం మనం అని వయసు మళ్ళిన వారు అనుకోవడంలో సంఘీభావం కనిపిస్తుంది. వృద్ధులకు 9,000వేల కోట్లతో ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. పొదుపు ఖాతాల్లో ఉన్నా, ఎవరూ తీసుకోని నిధుల మళ్ళింపు ద్వారా వయోవృద్ధులకు భీమా,ఆరోగ్య రక్షణ సేవలను అందించనున్నది. మీ కోసం మేం ఉన్నాం...అంటూ అటు ప్రభుత్వాలు,ఇటు పౌరసమాజం వృద్ధులకు కుడి,ఎడమల నిలిస్తే అదే వారికి ఒక పెద్ద వరం

**వైభవోపేతంగా సాగిన నృత్యోత్సవ పురస్కార వేడుకలు-2018**